క్లుప్తంగా

వైభవంగా పెంటపాటమ్మ గ్రామోత్సవం



ఊరేగుతున్న అమ్మవారు

చిల్లకూరు : మండలంలోని ముత్యాలపాడు పంచాయతీ పెంటపాడులో గ్రామ దేవత పెంటపాటమ్మకు శుక్రవారం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి మొదలైన ఊరేగింపు ఉదయం వరకు కొనసాగింది. తెనాలి బ్యాండ్ మేళాలతో పాటు ఏర్పాటు చేసిన కీలు గుర్రాలు, తోలు బొమ్మలాట, బేతాళ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమాలను వైఎస్సార్‌సీపీ నేత పెజ్జాయి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.

ఘనంగా గౌరమ్మ ఊరేగింపు



గౌరమ్మ గ్రామోత్సవం

కోట : గూడలి దళితవాడలో శుక్రవారం ఘనంగా గౌరమ్మ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపించారు. అనంతరం తప్పెట్లు, తాళాలు, మహిళలు గొబ్బెమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి స్వర్ణముఖిలో నిమజ్జనం చేశారు.

22న రామాలయంలో పూజలు



మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

సూళ్లూరుపేట : అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఈనెల 22వ తేదీన పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కారంచేటి మల్లికార్జునశర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటలకు గణపతి పూజ, కలశస్థాపన, లక్షతులసి పూజ, కలశాభిషేకం జరిపించనున్నట్లు వెల్లడించారు. అలాగే అయోధ్య అక్షింతలను భక్తులకు పంపిణీ చేస్తునట్లు వివరించారు.

కండలేరులో 12.474 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 12.474 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 260 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు వివరించారు.

ఎరువుల వినియోగంపై అవగాహన



వరి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పెళ్లకూరు : మండలంలోని పునబాకలో వరి సాగు చేస్తున్న రైతులకు ఎరువుల వినియోగంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పొలాలను సందర్శించి నత్రజని, పొటాష్ ఉపయోగాలను వివరించారు. అలాగే తెగుళ్ల, నివారణపై సలహాలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ లక్ష్మీదేవి, శ్రీనివాసులు, వీఏఏ దినేష్, కార్యదర్శి యాస్మిన్, కృష్ణయ్య, కుమారస్వామి, బాబయ్య పాల్గొన్నారు.

23న మండల మీట్

వెంకటగిరిరూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వెంకటగిరిరూరల్ : పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈఈ ముని రవిచంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెంకటగిరి పట్టణం, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.

పెళ్లకూరు : మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌బాబు



వాకాడు : జెమిన్ కొత్తపాళెంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



ప్రజారోగ్యానికి 'సురక్ష'

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పకడ్బందీ కార్యాచరణ అమలు చేస్తోంది. అందులో భాగంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే తొలి విడత హెల్త్ క్యాంపులు నిర్వహించి వేలాదిమందికి సేవలందించింది. ఇప్పుడు రెండో విడతలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేయిస్తోంది. స్పెషలిస్ట్ డాక్టర్లతో రోగులకు చికిత్సలందిస్తోంది. ఉచితంగా మందులు సైతం పంపిణీ చేస్తోంది.

- జగనన్న ఆరోగ్య సురక్ష కింద హెల్త్ క్యాంపులు
- స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్యపరీక్షలు
- వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు

పెళ్లకూరు : మండలంలోని కానూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కింద హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష పథకం ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి శేషయ్య, ఏఓ అన్నపూర్ణరావు, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, డాక్టర్ సాయిలత, డాక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.



సైదాపురం : మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

జెమిన్ కొత్తపాళెంలో..

వాకాడు : మండలంలోనరి జెమిన్ కొత్తపాళెంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో డాక్టర్లు కమశ్రీ, ప్రవీణ్, శ్రీనివాసులు పాల్గొన్నారు. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అలాగే దృష్టి లోపం ఉన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తోట గోపీనాథ్, ఉప సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వేములచేడులో..

సైదాపురం : మండలంలోని వేములచేడు సచివాలయలో జగనన్న ఆరోగ్య సురక్ష కింద హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురక్ష శిబిరం పేదల పాలిట వరమని తెలిపారు. క్యాంపుల్లో ఉచితంగా వైద్యపరీక్షలు చేయడమే కాకుండా మందులు సైతం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత రామచంద్రరాజు, వైద్యులు జనార్ధన్‌రావు, శ్రావణి, శాంతి , వివేక్, గురవయ్య, పాల్గొన్నారు.

పూలతోటలో..

దొరవారిసత్రం : మండలంలోని పూలతోట గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి చైతన్య మాట్లాడుతూ క్యాంపులో సుమారు 200 మంది రోగులకు వైద్యపరీక్షలు చేశామన్నారు. అలాగే మందులు సైతం పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పలువురికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రకళ, గిరిజ, స్టీఫెన్ నవీన్, లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

గూడలిలో..

కోట : మండలంలోని గూడలి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.డాక్టర్లు రామాంజనేయులు, దుర్గసౌజన్య, విక్రమ్ ఆధ్వర్యంలో రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, ఉప సర్పంచ్ పల్లెమల్లు విజయసారథిరెడ్డి, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.







దొరవారిసత్రం : పూలతోటలో కంటి పరీక్షలు, మందుల పంపిణీ, కోట : రోగులకు మందులు అందిస్తున్న ఎంపీడీఓ భవానీ

చిరస్మరణీయులు అంబేడ్కర్

గూడూరురూరల్ : సమ సమాజ స్థాపనకు కృషి చేసిన చిరస్మరణీయులు బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మురళీధర్ మాట్లాడుతూ దేశానికే దిశానిర్దేశం చేసిన మహనీయులు అంబేడ్కర్ అని, ఆయన విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పానకా దేవసేనమ్మ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాయకులు కోడూరు మీరారెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, ఎంపీపీ బూదూరు గురవయ్య, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, నాయకులు నాశిన నాగులు, కోదండరామయ్య, సతీష్‌రెడ్డి, గోపాల్ యాదవ్, నారాయణరెడ్డి, గోపి యాదవ్, తాళ్లూరు శ్రీనివాసులు, నాగరాజు,బల్లి వెంకటేశ్వర్లు, అన్నం మురళి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీమురళీధర్, నాయకులు

పకడ్బందీగా కులగణన



చిల్లకూరు : ఏరూరులో కుల గణన సర్వే

చిల్లకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను శుక్రవారం వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఆర్థిక, ఉద్యోగ, సామాజిక వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. కార్యక్రమాన్ని ఈఓపీఆర్‌డీలు, ఎంపీడీఓలు పర్యవేక్షిస్తున్నారు.

రాపూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పకడ్బందీగా కుల గణన ప్రారంభించారు. ఎంపీడీఓ అప్పాజీ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ వరకు కుల గణన కొనసాగుతుందన్నారు.

సైదాపురం : మండలవ్యాప్తంగా వలంటీర్లు, సచివాలయం సిబ్బంది శుక్రవారం కుల గణన ప్రారంభించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.



రాపూరులో సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీఓ అప్పాజీ,



సైదాపురంలో..

హోరాహోరీగా 'ఆడుదాం ఆంధ్రా'



వాలీబాల్ విజేతగా నిలిచిన చిల్లకూరు జట్టు

గూడూరురూరల్ : మండలంలోని విందూరు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు సాగాయి. చిల్లకూరు-1, చెన్నూరు-3 సచివాలయం జట్ల మధ్య జరిగిన వాలీబాల్ ఫైనల్స్‌లో చిల్లకూరు జట్టు విజేతగా నిలిచింది. కబడ్డీ ఫైనల్స్‌లో దివిపాళెం-1, మాళవ్యానగర్-3 సచివాలయం జట్లు తలపడ్డాయి. దివిపాళెం జట్టు 33 పాయింట్లతో గెలుపొందింది. కో-ఆర్డినేటర్ శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కరీముల్లా, సుబ్రమణ్యం రవి, రమేష్, భాస్కర్, విజయ, కల్పన, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జంగాలపల్లెలో పంటల పరిశీలన



సూచనలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

సూళ్లూరుపేట రూరల్ : మండలంలోని జంగాలపల్లెలో సాగు చేస్తున్న పంటలను వ్యవసాయశాఖ ఏడీఏ అనిత శుక్రవారం పరిశీలించారు. వరిపైరును ఎక్కువగా దోమ, కాండం కుళ్లు తెగులు ఆశిస్తున్నట్లు గుర్తించారు. ఆమె మాట్లాడుతూ అగ్రికల్చర్ అధికారుల సూచనల మేరకే ఎరువులు వాడాలన్నారు. సొంత ఆలోచనలతో పురుగు మందులు వినియోగించడం వల్ల పైర్లు దోమకాటుకు గురవుతున్నాయని తెలిపారు. దోమపోటు ఉధృతిని తగ్గించేందుకు ఎంత మోతాదలో మందులు వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ కవిత పాల్గొన్నారు.


'వికసిత్ భారత్' గ్రామ సభలు

ఓజిలి: మండలంలోని ఆర్మేనిపాడు, ఇనుగుంట, అత్తివరంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కింద శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ మోహన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత్ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. డ్రోన్ ద్వారా పంటలకు పురుగుమందుల పిచికారీ విధానాలను తెలియజేశారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయమ్మ, పోలయ్య, రమణయ్య, వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి, సుకుమార్‌రాజు, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్, మస్తానయ్య, రమేష్ పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ కార్డు అందిస్తున్న అధికారులు

సాంకేతిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోట : విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో ఫిబ్రవరి 24వ తేదీన నిర్వహించనున్న మెక్సోడియా-24 జాతీయస్థాయి సాంకేతిక సదస్సు పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కళాశాల డైరక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సదస్సుకు మన రాష్ట్రం నుంచే గాక తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరై ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో కిషంధర్, విక్రమ్‌కుమార్, రవికుమార్, చరణ్, షణ్ముఖ్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ

చిల్లకూరు : మండలంలని తమ్మినపట్నంలో అదానీ ఫౌండేషన్, బయోప్ కంపెనీల ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల తయారీపై మహిళలకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. అదానీ ఫౌండేషన్ హెచ్ఓడీ రాజేష్ రంజన్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల మహిళలు తమ ఇళ్ల వద్ద చెత్త సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. చెత్త, పేడను కుప్పగా పోసి వాటిని ఆరబెట్టి వానపాములు వదిలితే 15 రోజుల్లో అది ఎరువుగా మారుతుందని వెల్లడించారు. అనంతరం ఎరువును బాగా జల్లించి ప్యాకెట్ల రూపంలో రైతులకు అమ్ముకోవచ్చని సూచించారు. ఈక్రమంలో స్థానిక వర్మీకంపోస్ట్ యార్డ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, రిసోర్స్ పర్సన్ సుబ్బారావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు

అక్రమ కట్టడాలను ఉపేక్షించం



ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్

చిల్లకూరు : ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టడాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని తహసీల్దార్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుకనుపూరులో ముత్యాలమ్మ ఆలయానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో హెచ్చరిక బోర్డులు పెట్టిన ప్పటికీ ఆక్రమణలకు పాల్పడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతం పూర్తి విస్తీర్ణాన్ని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని వీఆర్‌ఓను ఆదేశించారు. వీఆర్‌ఓలు జగదీష్, శ్యామ్ పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న ఆర్‌టీఓ ఆదినారాయణ

గూడూరురూరల్ : రోడ్డు భద్రతా నియమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఆర్‌టీఓ జి.ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల వద్ద రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్‌టీఓ మాట్లాడుతూ డ్రైవర్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహనాలు కండీషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.మోహన్ పాల్గొన్నారు.

గౌరమ్మతల్లికి గిరిజనుల పూజ

చిల్లకూరు : ఏడాది పండుగను పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని బూదనం, పారిచెర్లవారిపాళెం, చేడిమాల, ఏరూరు, అల్లీపురం, చింతవరం కొత్త పాళెం, బల్లవోలు గిరిజన కాలనీల్లో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాలికకు ఆర్థిక సాయం



నగదు బదిలీ చేస్తున్న దృశ్యం

వాకాడు : మండలంలోని బాలిరెడ్డిపాళెంలో ఉన్న పట్టాభిరామాలయంలో శుక్రవారం సీతారామ ధార్మిక సేవా సంస్థ వారు ఓ బాలికకు ఆర్థిక సాయం అందించారు. ప్రకాశం జిల్లాకు చెందిన పి.శ్రీనిజారాజ్యలక్ష్మీ అనే బాలిక కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ లోకేష్, సుచరిత స్పందించి రూ.15 వేలను ఆన్‌లైన్ ద్వారా సంస్థ ప్రతినిధులకు పంపించారు. ఈ మేరకు వారు అందజేశారు. కార్యక్రమంలో కె హరీష్ రెడ్డి, అర్చకుడు డి.అనంతాచార్యులు, శివకుమార్, రాజేష్, సాయిభరత్, రాజకుమార్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం



ఎన్‌డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: నాయుడుపేటలో ఈనెల 21న జరిగే సాధికార బస్సుయాత్రకు నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చిల్లకూరులోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. అందువల్ల మరో మారు జగనన్నను ఆశీర్వదించడానికి అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఎదురు చూస్తున్నట్లు వివరించారు. నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డితోపు వరసిద్ధి వినాయక ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కూడలి వరకు సాధికార బస్సు యాత్ర చేరుకుంటుందని వివరించారు.

ఎరువుల యాజమాన్యంతో అధిక దిగుబడి

నాయుడుపేట : ఎరువుల యాజమాన్యంతో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం మండలంలోని ద్వారకాపురంలో వరిలో యాజమాన్యం- తెగుళ్ల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకే ఎరువులు వాడాలన్నారు. ఆకుచుట్టు పురుగు, అగ్గి తెగుళ్ల, కాండం తొలుచు పురుగు, పాముపొడ తెగుళ్ల నివారణకు సకాలంలో మందులు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓలు శ్రీనివాసులు, గణేష్ పాల్గొన్నారు.



సూచనలిస్తున్న ఏడీఏ లక్ష్మీదేవి

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ



మాట్లాడుతున్న ఏడీ గోపీనాయక్

గూడూరురూరల్ : వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే తెగుళ్లు నివారించవచ్చని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకుడు మేరుగ భాస్కరయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని చెన్నూరు ఆర్‌బీకే ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గూడూరు వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.గోపీనాయక్, ఏఓ వి.రమేష్, ఇందుకూరు జనార్ధన్‌రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వీఏఏ కె.శ్రీవిద్య పాల్గొన్నారు.